UTF
ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్
A.P.UNITED TEACHERS' FEDERATION
Ph No: 27677242; Fax No: 27650366; email:aputf2000@yahoo.com

President : I.VENKATESWARA RAO 9490300570
General Secretary : P.BABU REDDY 9490300650

| Honry.President | Associate President | Associate President | Treasurer |
|---|---|---|---|
| N.NARASIMHUDU | K.VIJAYAGOWRI | N.VENKATESWARLU | K.SANJEEVAREDDY |
| 9948235614 | 8985383255 | 9177434213 | 9490300639 |


ప్రచురణార్థం

తేది.15.08.2015

## విద్యాశాఖ ఉత్తర్వులు 53 అమలు నిలుపుదల చేయాలి
## ఉన్నత పాఠశాలల్లో తెలుగు, ఇంగ్లీషు రెండు మీడియంలు కొనసాగించాలి
## - యుటిఎఫ్

పాఠశాల విద్యాశాఖ ఆగస్టు 14న విడుదల చేసిన 53 ఉత్తర్వులు అమలును తక్షణం నిలుపుదల చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఐ.వెంకటేశ్వరరావు, పి.బాబురెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. జి.వో నెం 76 ద్వారా 10.6.2008న సక్సెస్ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం ప్రవేశపెట్టింది. ఆనాడు సక్సెస్ పాఠశాలల్లో విద్యార్థులందరినీ బలవంతంగా ఇంగ్లీషు మీడియంలోకి నెట్టివేయడం సరికాదని సమాంతర మీడియం అవకాశం ఉండాలని యుటిఎఫ్ పట్టుబట్టింది. గత 7సం॥లుగా సక్సెస్ పాఠశాల్లో ఇంగ్లీషు మీడియం నడుస్తుంది. దీనికి ఇంతవరకు ఉపాధ్యాయులకు పూర్తిస్థాయి శిక్షణ యివ్వలేదు. దీనిపై సమీక్ష చేయకుండా ఏకపక్షంగా బలవంతంగా విద్యార్థులను ఇంగ్లీషు మీడియంలోకి లాగడం అభ్యంతరకరం

- తెలుగు మీడియంలో కొనసాగాలనుకునే విద్యార్థి 2కి.మి దూరం లోపు ఉన్న పాఠశాలలకు తరలించడం విద్యార్థులకు భారంగా వుంటుంది.
- దగ్గరలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలలను హైస్కూల్‌గా అప్ గ్రేడ్ చేయడం అంటే ప్రస్తుతం అక్కడ అవసరం అయిన తరగతి గదులు, ఆట స్థలాలు లేవు, చాలా మండలాల్లో 2 కి.మి లోపు యుపిఎస్‌లు లేవు విద్యార్థి ఏడు, ఎనిమిది కి.మి దూరం పోవలసి ఉంటుంది. ఉపాధ్యాయులను కేటాయించం ఎట్లా జరుగుతుందనేది అనుమానమే
- 31% ఆంగ్ల మీడియం విద్యార్థులకోసం 69% గా వున్న తెలుగు మీడియం విద్యార్థులను ప్రస్తుతం చదువుతున్న పాఠశాల నుండి దూరానికి తరలించడం కష్టాలు పాలు చేయడం అన్యాయం.
- అమలుకు సంబంధించిన ఇబ్బందులను పరిశీలించకుండా తక్షణం అమలు చేయాలనుకోవడం అభ్యంతరకరం.
- ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత వలన అంతంత మాత్రంగా వున్న భాషా నైపుణ్యాలు ఒకేసారి ఇంగ్లీషు మీడియంలోకి నెట్టడం వలన డ్రాపౌట్స్ పెరిగే పరిస్థితి ఉంది. ప్రభుత్వ విద్యా రంగానికి తీవ్ర నష్టం జరుగుతుంది.
- బాలికలకు ప్రత్యేక పాఠశాలల స్ఫూర్తి దెబ్బతింటుంది.
- హైస్కూల్ ఉన్న చోట హాస్టల్స్ ఉన్నవి యుపిఎస్‌కు దగ్గరలో హాస్టల్స్ ఉండవు.
- 10వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం, ఇంటర్‌లో మళ్ళీ తెలుగు మీడియం వుంటుంది. ఇవన్నీ గందరగోళంగా వున్నాయి.

కావున విద్యారంగ మేధావులు, ఉపాధ్యాయులు, విద్యార్థి సంఘాలతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని ఈలోగా ఉత్తర్వులు రద్దు చేయాలని యుటిఎఫ్ డిమాండ్ చేసింది.

(ఐ.వెంకటేశ్వరరావు)
అధ్యక్షులు

పి. బాబురెడ్డి
(పి.బాబురెడ్డి)
ప్రధానకార్యదర్శి